

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్      ఎడిటర్స్ : VAS ప్రసాద్, గోర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 07

సంచిక : 3

**నేపథ్యం:**

**జీవన వసంతం - సద్గురు సమాగమం**

శ్రావణ శుద్ధ పౌర్ణమి

ఆగస్టు 31, 2023

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ భరద్వాజ మాస్టారు తో సమాగమం శ్రీ సార్ కు విశేష సద్గురు సన్నిధి, శ్రీ సాయినాధుని సత్సంగ ఫలం లభింప చేసి ఎలా జీవన వసంతంగా మారిందో శ్రీ సార్ మాటల్లో విని సద్గురు సన్నిధి మనము పొందగలము. |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ఒక మునక వేసినంతటి సకల పాపముల హరించు గౌతమి వలె - కలుషితాత్ము
ల సమియింపదే మీ దృష్టి ప్రసరణంబు ఆర్తి జన శరణ్య సంయమి వరేణ్య |
ఇనుములోని దోష మిసుమంతయేనియు స్పర్శవేది లెక్క సలుపనట్లు
దోష రోష వేషు దుర్గుణ జడునన్ను విడువకుండుమయ్య విశ్వ చక్షు |

- శ్రీ దాసగణు విరచిత  షిరిడి సాయిబాబా స్తవన మంజరి

అనేక జన్మ సంప్రాప్త కర్మ బంధ విదాహినే|
జ్ఞానానల ప్రభావేన తస్మై శ్రీ గురవేనమః ||

## విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 11 |
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 24 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్  లెటర్లు | 27 |
| 5 | సార్ సత్సంగం | 29 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 32 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి






సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# సంపాదకీయం

ఓం సాయిరాం

"తరలి రాదా తనే వసంతం... తన దరికి రాని వనాల కోసం..." ఇదేదో సినిమా పాటలా ఉన్నా నిజానికి తరచి చూచుకుంటే ఎడారి వంటి మన జీవితాల లోకి భగవంతుడు ఎన్ని రకాలుగా, ఎన్ని రూపాలుగా వచ్చి వసంతాన్ని నింపి, తిరిగి మన బ్రతుకుల్ని చిగురింప చేశాడో తరచి చూచుకుంటే ఎంతో ఆశ్చర్యం, ఆనందం కలుగుతాయి. వాతావరణంలో ఏర్పడే మార్పులని బట్టి మనలో చాలా మందికి వసంత ఋతువు ఎప్పుడు ఆరంభమౌతుందో తెలుస్తుంది. కానీ సద్గురువు మన జీవితాలలోకి ప్రవేశించేటప్పుడు మనలో చాలా మందికి పెద్దగా ఏమీ తెలీదు. ఆయన ఎంతో సహజంగా, కొన్ని కొన్ని సార్లు చాలా నిశ్శబ్దంగా కూడా మన జీవితాలలో ప్రవేశిస్తారు. రెండు నెలలు ఉండి పోయే వసంతంలా కాకుండా జీవితాంతం మనకి తోడు, నీడగా ఉండే వసంతంలా కూడా ఉంటారు. వసంతం ఏ ఒక్కరికో మాత్రమే పరిమితం కానట్లు, సద్గురువు కూడా తమ దరికి చేరిన కొద్దిమంది వ్యక్తులకు మాత్రమే పరిమితం కాకుండా, వారి వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులు, ఇలా అందరి జీవితాల లోనూ మాధుర్యాన్ని నింపుతారు. ఇంకా ఆశ్చర్యంగా 'వద్దు' అన్న వారికి

కూడా తమ మహత్యాన్ని తెలిపి తద్వారా వారి జీవితాలలో కూడా వసంతాన్ని నింపుతారో చూద్దాం !

సాయిబాబాను ప్రేమతో, భక్తితో ఆశ్రయించిన రేగే, బూటీ, కాకాదీక్షిత్ వంటి వారితో పాటుగా ఫకీరైన సాయిని పూజించడం ఇష్టం లేని మాధవభట్ అనే పూజారిని, తమపై ఏ మాత్రం నమ్మకం లేని సపత్నేకర్ ను, అమాయకులు ఆయనను వెర్రిగా పూజిస్తున్నారని విమర్శించిన బాలాభాటేను సైతం అనుగ్రహించారు. బాలాభాటే కి ఒక్కసారి బాబా కాషాయం కప్పగానే అతడికి క్రొత్త జన్మ ఎత్తినట్లయిందని, లౌకిక జీవితం దుర్భరమయిందని, ఉద్యోగంతో సహా అన్నీ విడిచి షిరిడీలో ఉండిపోయాడు. అట్లే తమాషాలన్నా, ఉద్యోగమన్నా వ్యామోహం ఉన్న దాసగణు సైతం చివరికి ఉద్యోగం వదిలివేసి సాయి కీర్తనలే తన జీవనాధారంగా చేసుకున్నాడు. తమను 'యా సాయి' అని ఆహ్వానించిన మహల్సాపతి చేత బంగారుపని మాన్పించి కేవలం అర్చకత్వం, భిక్ష చేయించి అనుగ్రహించారు. శ్యామాకు సైతం ధన వ్యామోహం లేకుండా చేసి 'అతడికి ఇవ్వవలసింది వేరు' అంటూ విష్ణుసహస్రనామం అనుగ్రహించారు. ఫకీరు సన్నిధి దుర్భరం అని భావించి వెళ్లిపోయిన ఉపాసనీబాబాను '8వ రోజుకు తిరిగి వస్తావు' అంటూ తమ మహత్యాన్ని

నిరూపించి మరీ అనుగ్రహించారు. అట్లే సాయి ఒక ముస్లిం అన్న సంకోచంతో దర్శించ వచ్చిన మేఘుడికి తాము సాక్షాత్తు శంకరుడన్న విశ్వాసం కలిగించి 'ఇతడే అసలైన భక్తుడు' అనే స్థాయిని కలిగించారు. వీళ్లందరినీ విడివిడిగా అనుగ్రహించడం ఒక ఎత్తు అయితే, భారత స్వతంత్ర సమర యోధ లో పాల్గొంటూ సాయి ఆశీస్సులు కోరి వచ్చిన బాలగంగాధర తిలక్ (ఇంకొందరికి కూడా) వంటి వారికి మార్గదర్శకం చేయటం ద్వారా దేశం మొత్తానికీ స్వాతంత్ర్యం అనే వసంతాన్ని అనుగ్రహించడం మరో ఎత్తు.

అట్లే భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారు తమను విశ్వాసంతో ఆశ్రయించిన తులసమ్మ, వక్కెమ్మ, రోశిరెడ్డి, అక్కిం వెంకట్రామిరెడ్డి మొదలైన వారిని అనుగ్రహించటంతో పాటుగా తమను విమర్శించిన ఆది నారాయణ రెడ్డిగారిని, కాటంరెడ్డి సుబ్బారెడ్డి గారిని మొదలైన వారిని కూడా అనుగ్రహించారు. ఒక వంక అనామకుడిగా, పిచ్చి వెంకయ్యగా పిలవబడుతూనే ఎంతోమందికి తమ సేవా భాగ్యం కలిగించి ముక్తి మార్గంలో పయనింప జేశారు. ఉదాహరణకు స్వామి దగ్గర ఉండటానికి ఇష్టపడక "భిక్షాన్నానికి పోవడం తన వల్ల కాదు" అన్న మల్లిక వెంకయ్య గారిని "అలా పోబళ్ళేదు. ఈ ప్రాంతంలో నీ బాకీలన్నీ తీరిపోయాయి. మా కట్టెల కొట్టే ముఠాకి నాయకుడిగా ఉండమని" పిలిచి మరీ

అనుగ్రహించారు. ఎవరో ఏదో అన్నారని స్వామి సన్నిధి వదిలి వెళ్ళిపోదాం అనుకున్న రోశిరెడ్డి గారిని "పంట చేను వదిలి పరిగ ఏరుకుంటావా" అంటూ తమ సేవా భాగ్యం పోగొట్టుకోకుండా వారించారు. ఇంకా తమ గురించి తెలియని వారికి కూడా ఎందరికో స్వప్న దర్శనాలు ఇచ్చి మరీ అనుగ్రహించారు.

శ్రీ సాయి, శ్రీ స్వామి ఈ విధంగా ఎంతో మందిని ఎన్నో రకాలుగా అనుగ్రహిస్తే, అట్టి "వారి దివ్య చరిత్రలను" మనకి అందించడానికీ, తద్వారా మన జీవితాలలో కూడా వారి అనుగ్రహం అనే వసంతాన్ని నింపటానికీ, ఎల్లప్పుడూ నిలుపుకోవటానికీ శ్రీ మాస్టర్ గారు, శ్రీ సార్ ఎంతగా కృషి చేశారో ఒక్కసారి స్మరించుకుందాం.

శ్రీ భరద్వాజ మాస్టర్ గారు సాయిలీలల సేకరణ కోసం షిరిడీ పరిసర ప్రాంతాలే కాక, సాయిని దర్శించిన భక్తులు ఎక్కడున్నారంటే అక్కడికి, ఎంత శ్రమ అయినా వెళ్లి సేకరించేవారు. ఇంకా ఇతర మహాత్ముల రూపంలో ఉన్న సాయి దర్శనార్థమై, వారి మహత్వాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి వారి లీలలు పుస్తక రూపంలోకి తీసుకురావడానికి ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి శ్రమించేవారు. సాయి తత్వ ప్రచారానికి గాను మాస్టర్ గారు ఎక్కడంటే అక్కడికి, ఎంత శ్రమ అయినా, ఇంటి దగ్గర

పరిస్థితి ఎలా ఉన్నా లెక్కచేయకుండా, తమ ఆరోగ్యానికీ, సౌకర్యాలకీ ఏ మాత్రం ప్రాముఖ్యం ఇవ్వకుండా సాయి తత్వ ప్రచారమే తమ ధ్యేయంగా కృషి చేశారు. అందుకే శ్రీ నాగ మునీంద్ర స్వామి వారు "ఆయన (భరద్వాజ) దొంగల్ని కూడా బాగు చేయాలంటాడు. ఎట్లా కుదురుతుంది అయ్యా" అనేవారు. ఇదంతా తన తరింపు కోసమా అంటే ఎంత మాత్రమూ కాదు. అందరినీ సన్మార్గ వర్తనులుగా చేయడానికీ, ముక్తి మార్గం వైపు నడిపించడానికీ మాత్రమే. ఇందుకు ఒక ఉదాహరణ... **శ్రీ మాస్టర్ గారు శ్రీ వెంకయ్య స్వామి వారి భక్తులను స్వామి వారు శరీరంతో ఉండగానే వారి లీలలు పుస్తక రూపంలో ముద్రించమని, అది కుదరకుంటే కనీసం pamphlets అయినా ముద్రించి ఊరూరా పంచమని చెప్పారు. కానీ ఆ భక్తులు అది కూడా చేయలేకుంటే విద్యానగర్ మందిర సావనీర్ లో మొదటిసారిగా శ్రీ వెంకయ్య స్వామి వారి లీలలు కాగితంపై పెట్టి అందరికీ పంచారు. ఈ విధంగా చేస్తే స్వామి వారి ఆగ్రహానికి గురికావలసి వస్తుందని కొందరు అంటే, ఇంతమంది తరిస్తుంటే నేను ఒక్కడిని నాలుగు జన్మలు వెనక్కుపోయి వచ్చినా పర్వాలేదు అన్నారు. ఇదంతా అట్టి మహాత్ములను గూర్చి లోకానికి వెల్లడి చేసి, తద్వారా భక్తి విశ్వాసాలు పెంపొందింపజేసి అందరినీ ధర్మపదంలో నడిపిస్తూ, మన సనాతన ధర్మ పరిరక్షణలో భాగం చేస్తూ, వారి జీవితాల లోనే కాకుండా భావితరాల వారి జీవితాలలో కూడా వసంతాన్ని నింపడానికే.**

అదే పంథా లో మాస్టర్ గారి గైడెన్స్ లో శ్రీ సుబ్బరామయ్య సార్ శ్రీ వెంకయ్య స్వామి వారి సేవకి అంకితమయ్యాక, శ్రీ స్వామివారి లీలల సేకరణ

కోసం ఎన్నెన్ని గ్రామాలో తిరిగి స్వామివారి మహత్మ్యాన్ని ఈ రోజు 'అవధూత లీల' రూపంలో మనకి అందించారు. ఈ ప్రయత్నంలో సేకరించిన లీలలకు అక్షర రూపం ఇవ్వడం కోసం శ్రీ సార్ ప్రతి రోజూ సాయంత్రం నెల్లూరు నుండి బయలుదేరి సీజన్ టికెట్ పై ఒంగోలు వెళ్లి అక్కడ శ్రీ మాస్టర్ గారి ఆధ్వర్యంలో రచన సాగించి తిరిగి అర్ధరాత్రి రెండు గంటలకు నెల్లూరు చేరి తమ నియమం ప్రకారం గొలగమూడికి సైకిల్ పై వచ్చి కేవలం 2-3 గంటల నిద్రతో సరిపుచ్చుకునేవారు. ఇదంతా ఒక ఎత్తైతే, మాస్టర్ గారికి ఎంతో ఇష్టమైన వార్తాలాపం గ్రంథం ఎక్కడో ఒక్క కాపీ దొరికితే దాన్ని తెప్పించి మళ్లీ ముద్రణలోకి తీసుకువచ్చి ఈ రోజు మనందరికీ అందుబాటులోకి తేవటం మరో ఎత్తు. ఇంకా శ్రీ రంగన్నబాబు గారు, శ్రీ నాంపల్లి బాబా గారు, శ్రీ కృష్ణయ్య స్వామి గారు, శ్రీ దర్గా స్వామి గారు మొదలైన ఎందరో మహాత్ముల చరిత్రలు, లీలలు పుస్తక రూపంలోకి తీసుకువచ్చి మనకి అందించారు. ఈ పుస్తకాలన్నీ అతి తక్కువ ధరలకే, కొన్నిసార్లు ముద్రణ ఖర్చు కన్నా తక్కువ ధరకే అందించారు. సుమారు 300 పేజీలు గల అవధూత లీల గ్రంధాన్ని కేవలం 40 రూపాయలకే అందించారు. అది కూడా వెచ్చించలేని వారి కోసం స్వామి లీలలు తెలిపే 'స్వామి కృప', 'స్వామి అనుగ్రహం', 'నమ్మితే సొమ్ము... ', 'పిలిచిన పలికే దైవం' మొదలైన

దాదాపు 20 కి పైగా చిన్న పుస్తకాలు ఒక్క రూపాయికే అందించేవారు. ఎన్నో పుస్తకాలను ఉచితంగా పంచారు. ఇంకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అద్భుత లీలలు తెలిపే 'నాహం కర్తా, హరిః కర్తా' పుస్తకం మనందరి భక్తి విశ్వాసాలు పెంపొందించడానికి దోహదకారి కాగలదని భావించి, ఆ లీలలు అందరికీ అందుబాటులోకి తేవాలన్న తపనతో ఆ పుస్తక రచయిత పి.వి.ఆర్.కె ప్రసాద్ గారి అనుమతితో అందులోంచి ముఖ్యమైన లీలలు కొన్ని 'శివుని ఆజ్ఞ' అనే చిన్న పుస్తకంగా కేవలం 7 రూపాయలకే మనకి అందించారు. ఇంతే కాకుండా గొలగమూడి లో ఉండి స్వామి సేవ చేసుకునే వీలు కల్పిస్తూ శ్రీసాయి మాస్టర్ నిలయం కట్టించారు. ఇంకా లేఖల రూపంలో, సత్సంగాల రూపంలో ఎన్నో రకాలుగా మనందరి జీవితాల్లో వెలుగు నింపడం కోసం నిరంతరం శ్రమించారు.


మరి మనం ఏమి చేస్తున్నాం? శ్రీ మాస్టర్ గారు, శ్రీ సుబ్బరామయ్య సార్ చూపిన మార్గంలో పయనిస్తున్నామా? లేక వారు మనల్ని ఛీత్కరించుకునేలా 'ప్రకృతి రూపంలో భగవంతుడు మనల్ని పోషిస్తుంటే మనం కేవలం బియ్యాన్ని మలంగా మారుస్తున్నామా?' అని మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. అలా కాకుండా ఉండాలంటే **మనం శ్రీ స్వామి, శ్రీ సార్**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**మొదలైన మహాత్ములు మనకిచ్చిన అనుభవాలు నిత్యం స్మరించుకుంటూ, గురు స్తుతి చేసుకుంటూ, ఆ లీలల్ని నలుగురితో పంచుకుంటూ మన జీవితాలలోనే కాకుండా వారి జీవితాలలో కూడా వసంతాన్ని నింపే కనీస ప్రయత్నమైనా చేద్దాం!**

- శ్రీ రామకృష్ణ భట్టు

## భక్తుల అనుభవాలు

### AKP, Guntur నుండి తమ అనుభవాన్ని ఇలా తెలియజేస్తున్నారు:

మాది గుంటూరులో ఒక మధ్య తరగతి రైతు కుటుంబం. చిన్నప్పటి నుండి కుటుంబాన్ని నిలబెట్టడం కోసం నాన్నగారు పడ్డ కష్టాలను చూసి జీవితంలో ఏమి చేసినా, సంఘంలో మా నాన్న గారి గౌరవ మర్యాదలు పెంచే విధంగా ఉండాలని భావించి, నేను బాగా చదువుకుని, ఉద్యోగం సంపాదించి, ఇల్లు కొని, వివాహం చేసుకుని, ఇప్పుడు అమెరికా లో జాబ్ చేస్తున్నాను. ఈ విధంగా జీవితంలో స్థిరపడ్డాక 2016 లో కొన్ని ఆలోచనలు మొదలయ్యాయి 'నా జీవిత లక్ష్యం ఏమిటి? మనిషిగా మనం ఏమి చేయాలి ? తల్లి తండ్రులని తృప్తి పరచటం దీని లక్ష్యమా' అని చింత మొదలైంది. ఆ ఆలోచన తీవ్రమయ్యే కొద్దీ నేను ఏమి చేయాలి, ఎవర్ని అడగాలి, నాకు దారి చూపగల వారు ఎవరు అన్న ఆలోచనలు వచ్చేవి. అలాంటి ఆలోచనలో ఉండేటప్పుడు ఎందుకో గాని వెంకయ్య స్వామి

తళుక్కున మెరిశారు. చిన్నతనం నుండి శివుడు, తిరుపతి వెంకటేశ్వర్ల స్వామి, వినాయకుడు ఇలా ఇంటిలో పూజించే ఈ దేవతల గురించి రాని ఆలోచన ఎప్పుడు వినని, చూడని వ్యకి గురించి ఎందుకు వచ్చింది? నాకు చాలా విచిత్రంగా అనిపించింది. అప్పడు చిన్నపుడు జరిగిన ఇంకో సంఘటన జ్ఞాపకానికి వచ్చింది.

25 సంవత్సరాల క్రితం (1993లో బహుశా 7th చదువుతుండగా) ఒంగోలు కి జీపులో ప్రయాణిస్తున్నప్పుడు WINDSHIELD మీద తంబురా పట్టుకొని వున్నా ఒక ముసలి మనిషి ఫోటో చూశాను. ప్రక్కనే వున్న డ్రైవర్ ని ఫోటో లో వున్న వ్యక్తి ఎవరని అడిగాను. తాను వెంకయ్య స్వామీ అని, నెల్లూరు లో గుడి వుంది అని చెప్పారు. 'మన దేశంలో 33 కోట్ల మంది దేవతలున్నారు. ఆ పైన ఇలాంటి స్వాములకి కూడా కొదవలేదు' అని మనసులో నవ్వుకున్నాను.

మరి ఇప్పుడు దేశం కానీ దేశంలో వున్నాను. మరి అతని గురించి తెలిసేది ఎలాగా!? ఒకే ఒక ఆధారం అంతర్జాలం. అదే స్వామి వారి గురించి తెలుసుకోవడం కోసం ఇంటర్నెట్ లో వెతక సాగాను. స్వామి వారి చరిత్ర, బోధనలు గురించి చాల పుస్తకాలూ, వీడియోస్ కనిపించాయి. స్వామివారి లీలలు చదువుతూ అందులో కొన్ని కొన్ని సంఘటనలు చదివి భావోద్రేకంతో

కన్నీళ్ళ పర్యంతమయ్యాను. ఎన్నో రోజుల నుంచి వున్న ఆలోచనలకి సమాధానం దొరక సాగింది. గమ్యం బోధ పడసాగింది. అలా శ్రీ స్వామి నాకు దారి చూపారు.

*******

మెల్లిగా శ్రీ సాయిబాబా, శ్రీ భరద్వాజ మాస్టర్ గారి గురించి తెలియడంతో వారి పుస్తకాలు కూడా చదవసాగాను. శ్రీ మాస్టర్ గారు అందరినీ సత్సంగం చేసి సంస్కారాలు సరిదిద్దుకోమని చెప్పిన విషయం చదివి, అట్టి సత్సంగం ఎక్కడ దొరుకుతుందా అని ఎంతో తపన పడ్డాను. కానీ ఎక్కడా వెంటనే లభించక పోయేసరికి కొంచెం నిరుత్సాహపడ్డాను.

2018 జూలైలో ఇండియా వచ్చినప్పుడు మొదటిసారిగా గొలగమూడి వెళ్లి భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి సమాధిని దర్శించుకున్నాను. అలా రెండు మూడు సార్లు దర్శించు కున్నాక, మనకి శ్రీ స్వామి వారి గురించి ఇంత అద్భుతమైన 'అవధూత లీల' అందించిన శ్రీ సుబ్బరామయ్య గారిని (వారి సమాధిని) దర్శించుకుని ఒక Thanks చెప్పుకుందాం అనిపించింది. ఒక రోజు శనివారం ఉదయాన్నే గొలగమూడి వెళ్ళాలి అని బలంగా తోచింది. వెంటనే బెంగుళూరు నుండి బయలుదేరాను. గొలగమూడి చేరి స్వామివారి దర్శనం తరువాత, గుడి

బయటకు వెళ్లి  ఇద్దరు ముగ్గురు వ్యక్తులను సుబ్బరామయ్య సార్ సమాధి గురించి విచారిస్తే తెలియదు అన్నారు. స్వామి! నాకు దరి చూపు అని అనుకున్నాను.

ఇక వెనుతిరుగుదామనుకుంటే ఎక్కడో దగ్గర్లోంచి మైక్ లో స్వామివారి పూజ, స్తోత్రాలు వినబడుతున్నాయి.  అక్కడ ఏదో గుడి ఉంది అనుకుంటూ అటువైపు అడుగులు వేస్తూ వెళితే, అదే మేము వెతుకుతున్న 'శ్రీ సుబ్బరామయ్య సార్ గారి సమాధి మందిరం'.  ఆ రోజు అభిషేకం అవటం వలన శ్రీ సార్ సమాధి కి రుద్రాభిషేకం జరుగుతోంది.  అక్కడ ఉన్న గురు బంధువు  మమ్మల్ని క్రొత్త వారిగా చూడకుండా, చాలా ఆదరణగా మమ్మల్ని కూడా పూజలో భాగస్వాములను చేశారు.  భోజన ప్రసాద సమయంలో మరో గురు బంధువు  నా మొబైల్ నెంబర్  తీసుకుని 'Team Golagamudi' వాట్సాప్ గ్రూప్ లో add చేశారు. తద్వారా సత్సంగాన్ని కూడా నాకు అనుగ్రహించారు.

ఈ విధంగా పునరాలోచన చేసుకుంటే, స్వామి వారు అన్నట్లు "ఏ గుంపులో వున్నా మన  గొర్రెలని గుర్తుపట్టి లాక్కొస్తాను"  అన్న మాట చాలామంది లాగా నా  జీవితంలో నిజం చేసినట్లు తోస్తుంది.

## సుబ్బరామయ్య సార్ గురించి <u>నగేష్</u> పంచుకున్న అనుభవాలు

5-09-2017

నేనంటే దేవుడికి చాలా ఇష్టం అని నాకు చాలా నమ్మకం..దేవుడి కంటే గురువే ఎక్కువని చెప్పారు శంకరాచార్యులు. మరి గురువుకి నేనంటే ఇష్టం కాదా ?

నేను మిలారేపాను కాదు, కాని నా గురువుగారైన సుబ్బరామయ్య సార్ మాత్రం ఖచ్చితంగా 'మార్పా' నే. అందులో సందేహం లేదు. సార్ నాకు వ్రాసిన లెటర్ లో చూడక నమ్మిన వారు ఘనులు అన్నారు. కాని నన్ను "ఎవ్వరినైనా సరే టెస్ట్ చేసి నమ్మమని" చెప్పారు. ఒకసారి నమ్మిన తరువాత వెనక్కి తిరిగి చూడవద్దు అన్నారు.

సార్ కృపతో తనంత తాను వ్యక్తం చేసుకున్నారని నా నమ్మకం .

సార్ ని నేను నమ్మటంలో సార్ ఇచ్చే మహిమలు, నిదర్శనాలు మాత్రమే కాకుండా, సార్ జీవన విధానం, సార్ దైవీ సంపత్తి కూడా కారణం. ఎందుకంటే సత్కర్మాచరణ, నిష్కామకర్మ (ఏమీ ఆశించకుండా సేవ చేయడం), సంపూర్ణంగా దేవునిపైనే ఆధారపడి జీవించడంలో దేవుడు ఖచ్చితంగా ఉండి తీరుతాడు. అతని మాట దేవుని వాక్కు, అతను ఉండేదే దేవాలయం.

నా మనసులో ఎప్పుడూ దేవుడితో యుద్ధం చేస్తుంటాను.. ఇప్పటికీ .. అందులో ఖచ్చితంగా విజేతను నేనే . 😊

మొదటలో సార్ గురించి ఏమీ తెలియదు. తరువాత సార్ చెప్పే సత్సంగం కి వెళ్ళేవాడిని. కాని సార్ ని ఇతరుల దగ్గర విమర్శించేవాడిని. ఒక రోజు ఒక కల వచ్చింది. ఆ కల లో ఇరు వైపులా సరస్వతి, లక్ష్మీదేవి ఉండగా మధ్యలో సార్ నడుస్తూ వస్తున్నారు. నెమ్మదిగా సార్ గురించి తెలిసింది – ఆయన ఎవ్వరి దగ్గరా డబ్బులు తీసుకోరు, ఎవ్వరు వండినది తినరు, వెంకయ్య స్వామి అజ్ఞానుసారం ఊరు విడిచి వెళ్ళరు, లాభం ఆశించకుండా తక్కువ రేటుకే మహాత్ముల పుస్తకాలు ప్రచురించి అమ్ముతారు. దేవుని మీదే ఆధారపడి జీవిస్తున్నారు అని అర్ధమైంది. ఇంకా ఆసక్తి పెరిగింది .

అయినా, దేవుడు లేదా గురువు ఎవరికో ఇచ్చే అనుభవాలు నేను ఎందుకు నమ్మాలి ? నాకు కావాలి కదా ! అసలే నాకు అవగాహన, తెలివితేటలు అంతంత మాత్రం. అందరూ సామాన్యంగా అలోచించే దానికి ఒక్కోసారి చాలా విరుద్ధంగా కూడా ఉంటాయి. అసలు సార్ చెప్పింది ఎందుకు వినాలి? ఉదాహరణకు, సార్ నాకు బయట ఇడ్లీలు రెండు మూడు తినమంటే, నేను 15 or 18 తినే వాడిని. హారతులు పాడితే చాలా

చిరాకు. కాని, పోను పోను సార్ మాటలు నా మీద మంత్రాలలా పని చేసాయి. వాటి నుంచి తప్పించుకోవటం నా వల్ల కాలేదు .

**నా నమ్మకానికి నిచ్చెనలు :**

మొదటిలో సార్ నాకు లెటర్స్ రాస్తూ దానిలో ఒక్కరితో అయినా సరే సత్సంగం చెయ్యమని చెప్పారు. బయట ఎక్కడా ఎవరు వండినవి తినవద్దు నువ్వే వండుకుని తిను అన్నారు. ఇక్కడి వెంకయ్య స్వామే అక్కడ (ఢిల్లీ ) నిజాముద్దీన్ దర్గా రూపం లో ఉన్నారు అని చెప్పి దర్శించమన్నారు. సందేహాలకి లెటర్స్ ద్వారా సమాధానం చెప్పేవారు.

సాయిబాబా సమాధిని, ఏదైనా దేవుని విగ్రహాన్ని గాని పూజించగలం నమ్మగలం. కాని, మామూలుగా కనిపించే, మాట్లాడే మనిషి ని దేవుడిగా నమ్మటం, దివ్యత్వం గమనించడం ఎలా? ఇప్పట్లో ఎంతోమంది నకిలీ GODMAN లు ఉన్నారు కదా !


సార్ పై నా నమ్మకం - ప్రార్ధన, దానికి నిదర్శనం, అప్పుడు కొంచెం నమ్మకం, కొంచెం అనుమానం, మళ్ళీ టెస్ట్ చెయ్యటం, మళ్ళీ నిదర్శనం, మళ్ళీ నమ్మకం, మళ్ళి ప్రార్ధన... ఇలా STEP BY STEP జరిగింది. ఒక్కసారిగా జరగలేదు.

అంత పుణ్యం లేదు కదా!


శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు

శ్రీ వెంకయ్యస్వామి

శ్రీ దర్గాస్వామి

సార్ నాకు ఢిల్లీ లో ఉన్నపుడు నిజాముద్దీన్ దర్గాని నియమపుర్వకంగా ఒకే టైం లో దర్శించమని చెప్పారు. అప్పటికీ సార్ పై ఏ నమ్మకం లేదు. కాని చెప్పింది చేయాలి అనిపించి చేస్తుండగా, ఒకసారి ఉద్యోగం, ఇల్లు రెండూ మారటానికి దేవుడి నుంచి సమాధానం కావాలి అని గురుచరిత్ర పారాయణ చేస్తున్న్నాను. పారాయణ మూడవరోజు నిజాముద్దీన్ దర్గా నుంచి వస్తుండగా మనసులో చాల ధృడంగా దేవుడి నుంచి ముడు రోజుల్లో సమాధానం రావాలి అని అనుకుంటూ మళ్ళీ వెంటనే, మూడు రోజులెందుకు, ఏం ? ఈ రోజు ఇవ్వలేడా అని చాల తీవ్రంగా అనుకున్నాను. రెండు గంటల్లో ప్రసాద్ నుంచి ఫోన్ వచ్చి ‘సార్ నిన్ను జాబ్ RESIGN చేయ్యమంటున్నారు’ అని సార్ తో మాట్లాడమంటే సార్, “నగేష్! నీకు జీతం ఎంతిస్తున్నారు? ఏం, ఆ డబ్బులు ఇక్కడ సంపాదించ లేవా” అని ఇంకా చెప్పారు. ఢిల్లీ లో, మనసు లోని నా ప్రార్ధన సార్ కి ఎలా తెలిసింది ? (ఇలలోని) దేవుడి సందేశం ఎంత చిత్రంగా ఉందో కదా !

ఇక్కడి నుంచి సార్ మనలా మామూలు మనిషి కాదు అని నిరూపణ అయింది .

మరోసారి నా గురువు ఎవ్వరో తెలియపరచమని దేవుడికి ప్రార్ధించి గురుచరిత్ర పారాయణ చేశాను. సార్ కలలో కనిపించారు. కలలో సార్

పొట్టపై నా తల ఉంచాను, మంత్రాలు వినిపిస్తున్నాయి. నేను ఒక మంత్రం చెప్తే సార్ అవును అన్నారు. సార్ తో ఈ విషయం చెప్పాను. సార్ చిరునవ్వు నవ్వారు. ఇంక నా గురువు సారే అని అర్ధమయింది.

**<u>బట్టు శ్రీ రామకృష్ణ</u> తనకు భగవంతునితో ఉన్న అనుభవాలు, సార్ తో పరిచయం, సార్ సాంగత్యం, సార్ సన్నిధి లో కల్గిన దివ్యానుభవాలు, సంస్కారాల్లో వచ్చిన మార్పులను గూర్చి ఇలా వివరిస్తున్నారు.**

మాది దైవభక్తి కలిగిన కుటుంబ నేపధ్యం అవటం వల్లనూ, ఇంట్లో శ్రద్ధగా జరిగే పూజలు, పండుగలు, భగవత్ కథలు వినటం వల్లనూ, గుంటూరు నాజ్ సెంటర్ లోని ఆంజనేయ స్వామి గుళ్ళో వినే పురాణ కథల వల్లనూ, నాకు మొదటి నుండి భగవంతుడు ఉన్నాడన్న నమ్మకము, ఏ పనికైనా ఆయన మీద ఆధార పడవచ్చునని మొక్కుకోవటం అలవాటు అయ్యాయి.  ఇంకా మా నాన్నగారు (కీ.శే. సుబ్బారాయుడు గారు) నన్ను తరచూ గుంటూరులో శ్రీరామకృష్ణ మఠం వారి సేవా సమితికి తీసుకెళ్లటం వల్ల నాకు తెలియకుండానే నా ఖాతాలో పుణ్యం జమ చేసారు.  ఇంకా వివేకానందుని గూర్చి, బ్రహ్మచర్య విశిష్టత గూర్చి బోధించేవారు.  కానీ, కాలేజీ చదువుల టైం లో చెత్త పుస్తకాలు, సినిమాలు ప్రభావం వలన అవి మరుగున పడ్డాయి.

M.Tech. చేయడానికి R.E.C. Calicut లో చేరడం నా జీవితంలో పెద్ద టర్నింగ్ పాయింట్. అక్కడ రవికుమార్ గారు తన హాస్టల్ గదినే బాబా గుడిగా మార్చివేసి, ప్రతి గురువారం సత్సంగం జరిపి ప్రసాదాలు పెట్టటంతో పెద్దగా ఇంటరెస్ట్ లేకున్నా, casual గా వెళ్ళేవాడిని. అప్పుడే మొదటిసారిగా భరద్వాజ మాష్టరు గారి రచనలు చూడటం, బాబాని పిలిస్తే పలుకుతాడు అని వినటం / కనటం జరిగింది. కానీ నాకు ప్రత్యేకంగా ఏ అవసరం లేదు కనుక, శ్రీ సాయి లీలామృతం కొని కూడా పక్కన పడేసాను. ఇంతలో నాకు టైఫాయిడ్ జ్వరం రావటం, దాదాపు ఇరవై రోజులు క్లాసులు వినకపోవడం, వెంటనే పరీక్షలు రావడంతో ఒక సబ్జెక్ట్ సరిగ్గా వ్రాయలేక పోయాను. అప్పుడు బాబాతో “నేను 3 సార్లు శ్రీసాయిలీలామృతం పారాయణ చేస్తాను. కానీ pass చేయిస్తావా / fail చేయిస్తావా అనేది నీ ఇష్టం” అని చెప్పుకుని పారాయణ చేశాను. బాబా నాకు PASS అని మెసేజ్ ఇవ్వటం, నేను నిజంగానే pass అవ్వటం జరిగింది. దాంతో బాబా పిలిస్తే పలుకుతాడు, ఏమైనా చేయగలడు అని గట్టిగా గురి కుదిరింది.

శ్రీ సాయి లీలామృతంలో వైద్యుల సుధాకర్ గారి మరదలు పెళ్లికి సంబంధించిన మ్రొక్కు, శ్రీ వెంకయ్య స్వామి వారి ఆశ్రమం వద్ద నిద్ర

చేయటం మొ|| లీల చదివి “వెంకయ్య స్వామి అంటే, పెళ్ళిళ్ళు బాగా జరిపించే స్వామి” అని నా మనస్సులో ముద్ర పడింది. సుమారు 2000-2001 సం|| లో విద్యానగర్ వెళ్ళినప్పుడు, అక్కడ రవికుమార్ గారి ప్రోద్బలంతో మరి ఇద్దరు స్నేహితులతో కలిసి ‘ఆంధ్ర శిరిడి’ గా ఖ్యాతి గాంచిన గొలగమూడి దర్శించటం జరిగింది. అప్పుడే సాయిమాష్టర్ నిలయంలో దిగి స్వామి దర్శనం చేసుకుని, ఎవరో తీసుకెళ్లటం వల్ల శ్రీ సుబ్బరామయ్య సార్ వాళ్ళ ఇంటికి వెళ్ళి సార్ ని మొదటిసారిగా దర్శించాను. ఆ సమయంలో చుట్టూ పుస్తకాల కట్టల మధ్యలో సరిగా గాలి కూడా ఆడని ప్రదేశంలో సార్ కూర్చుని ఏదో వ్రాసుకుంటున్నారు. అక్కడ ఉండలేక పోవటమే గాక, మరీ పల్లెటూరి వాతావరణం అనిపించి గొలగమూడి అంటే కూడా అయిష్టమే ఏర్పడింది.

కానీ 2002 సం|| లో మా నాన్నగారు మా చెల్లెలికి పెళ్ళి సంబంధాలు చూడటం మొదలుపెట్టాక, ఒక సంబంధం విషయమై చెన్నై నుండి చీరాల రమ్మన్నారు. నేను దారిలో “పెళ్ళిళ్ళు జరిపించే స్వామి” అన్న విశ్వాసంతో గొలగమూడి వచ్చి స్వామిని దర్శించి ప్రార్థించి వెళ్ళటం, ఏ ఇబ్బంది లేకుండా ఆ సంబంధం కుదిరి, చక్కగా మా చెల్లి పెళ్లి జరిగింది. మరుసటి సం|| 2003 లో నాకు చెన్నైలోనే ఒక మంచి ఉద్యోగం రావటం,

తర్వాత నా పెళ్లి సంబంధం విషయంలో కూడా స్వామిని దర్శించి, నాకు ఏది మంచిదో అది జరిగేటట్లు చేయమని ప్రార్ధించి వెళ్ళటం, మొదటి సంబంధం ఖాయం అయ్యి వివాహం జరగటం, మ్రొక్కు తీర్చుకోవడానికి మేము గొలగమూడి వచ్చి నిద్ర చేయటం కూడా జరిగింది. పైన చెప్పిన రెండు అనుభవాలు విన్న నా స్నేహితుడు తనకి కూడా పెళ్లి కావాలి అనే కోరికతో గొలగమూడి వచ్చి విశ్వాసంతో స్వామిని, సార్ ని దర్శించటం, వెంటనే అతని పెళ్లి కూడా జరగటం స్వామి మహత్యానికి మరో ఉదాహరణ. అతడే 'అవధూత లీల' గ్రంధం తెచ్చి నాకు బహుకరించాడు.

2007 లో మా అమ్మగారికి Dengue జ్వరం వచ్చి సీరియస్ అయ్యి హాస్పిటల్ లో అడ్మిట్ అవటంతో, దిక్కుతోచని పరిస్టితులలో దారిలో గొలగమూడి లో దిగి స్వామికి మ్రొక్కుకుని గుంటూరు వెళ్ళాను. మా అమ్మగారికి చక్కగా నయమవడంతో అప్పటి నుండి మ్రొక్కు ప్రకారం 3 నెలలకి ఒక్కసారి గొలగమూడి వచ్చి సాయి మాస్టర్ నిలయంలో నిద్ర చేయటం మొదలు పెట్టాను. ఆ కాలంలోనే శ్రీ సుబ్బరామయ్య సార్ ని దగ్గరగా చూడటం, అక్కడికి వచ్చే నా తోటివారంతా సార్ చెప్పిన పనులు ఎంతో శ్రద్ధతో చేయడం చూసి నేను కూడా మెల్లగా ఆ పనుల్లో పాల్గొనేవాడిని. ముఖ్యంగా నా M.Tech. స్నేహితుడు ప్రసాద్ అత్యంత

శ్రద్ధగా సార్ ఇచ్చే సూచనలు ఎంత క్లిష్టమైన పరిస్థితులలో కూడా చక్కగా పాటించడం చూసి ఆశ్చర్యము, సార్ పై గౌరవం కలిగాయి. అలానే ఒకసారి ఆరాధన టైము లో అన్నదానం జరిగే చోటికి సార్ అతి సాధారణ దుస్తులు ధరించి రావడం చూసి, ఇంత పెద్ద వసతి కట్టించి, ఇంత అన్నదానం చేస్తూ, మరీ ఇంత నిరాడంబరంగా ఎలా ఉండగాలిగారో అని మరింత గౌరవం పెరిగింది. ఆ తరుణంలో “కనీసం నెలకి ఒకసారైనా గొలగమూడి రాకుంటే ఎలాగ” అనే శివరత్నం ప్రోద్బలంతో, నగేష్ సార్ పట్ల చూపించే ప్రేమ, శ్రద్ధ, “గురువులు/మహాత్ములు భౌతికంగా ఉన్నప్పుడు అవకాశం వదులుకుని, తర్వాత ఏడిస్తే ఏం లాభం? కనుక తరచుగా సార్ దర్శనం, సేవ చేసుకోమనే” అతడి మాటలు, ఇంకా సురేష్, శేషుకృష్ణ మొ|| వారి అనుభవాలు, నన్ను సార్ గొప్పతనాన్ని గుర్తించేలా, సార్ పట్ల ఆకర్షితుణ్ణి అయ్యేలా చేసాయి.

అప్పటి నుండి దాదాపు ప్రతి నెలా సార్ దగ్గరికి వెళ్తున్నా... మిగతా వారి లాగా నేను ప్రేమగా, శ్రద్దగా వెళ్ళటం లేదని బాధపడేవాడిని. ఈ విషయమై ఒకసారి సార్ ఒక్కరే ఆకుకూర కోసుకుంటూ ఉన్నప్పుడు, “సార్,... ప్రసాద్, నగేష్,మొ|| వారంతా ఎంతో ప్రేమగా, శ్రద్ధా భక్తులతో ఇక్కడికి వస్తున్నారు. నేను మాత్రం ఎదో మ్రొక్కుకున్నాను గనుక

బలవంతంగా వస్తున్నాను కదా" అన్నప్పుడు సార్ "**నీకు శ్రద్ధ ఉందో లేదో, భక్తి ఉందో లేదో తర్వాత సంగతి. ముందు నువ్వు ఎలాగైనా ఇక్కడికి వస్తూ ఉంటే, మిగతాది స్వామి చూసుకుంటాడు**" అన్న మాటలు కేవలం నాకే గాక, మనందరికీ కూడా అభయంగా నిలుస్తాయి. సార్ సాన్నిధ్యములో నాకు తెలియకుండానే నా బలహీనతలు ఎన్నో తుడిచిపెట్టుకుపోయాయి.


## సార్ సత్సంగం (ప్రసాద్ డైరీ)

**20 మార్చ్ 2005**

- మన బలహీనతలు తొలగించమని స్వామిని ప్రార్థించడం కూడా మన పుణ్యం మీద ఆధారపడుతుంది.
- స్వామి లీలలను గూర్చి మననం చేసి డీటెయిల్ గా మన కామెంట్స్ రాసుకోవాలి.
- ఉద్యోగం ఏ పనైనా స్వామి పనిగా ఉత్సాహంగా చేయాలి.
- టీవీ చూడటం లాంటివి చేస్తూ కంట్రోల్ లేకుండా ప్రయత్నం ఏ మాత్రం చేయట్లేదు సార్ అని చెప్పాను. అప్పుడు సార్ ఇలా చెప్పారు: "టీవీ పెట్టినప్పుడు అక్కడనుండి వెళ్ళిపో! బస్సులో గానీ టీవీ పెట్టినప్పుడు అక్కడే ఉండాల్సి ఉంటే దుప్పటి కప్పుకొని పడుకో. నామస్మరణ చేయటం చేయాలి".









- ప్రదక్షిణలు చేయట్లేదు సార్ అంటే “ప్రదక్షిణలు చేస్తే మంచిది నాయనా” అని చెప్పారు.
- జీవన విధానము ముఖ్యము, మంచిగా ఉండాలి.

**7 మే 2005**

- కొన్ని సమయాల్లో సిన్సియర్ గా నామస్మరణ చెయ్యాలి- నడిచేటప్పుడు, స్నానం చేసేటప్పుడు, అన్నం తినేటప్పుడు etc.
- పూజ ఒకే రకంగా యాత్రికంగా చేయకుండా, ఆ సమయంలో ఏదైనా చేయాలంటే బుక్స్ చదవాలంటే ఆ పని చేయటమే. అలా ఆర్టికల్స్ చదువుతూ ఉంటే కొత్తగా ఉంటుంది.
- **భగవంతునికి కావాల్సింది మనసు. కనుక లౌకిక పనుల్లోకి పోనివ్వకుండా మనసు నిలిపే ప్రయత్నం చేయాలి. స్వామికి సిన్సియర్ గా చేస్తున్నారా లేదా అనేది ముఖ్యం. సిన్సియర్ గా చేస్తుంటే ఒక్కొక్కటి పోగొడతాడు.**
- అన్ని ఒకేసారి కావాలి అనుకోవడం తప్పు. బుద్ధుడు ఇలా అనుకొని శరీరాన్ని సృష్టింప చేసుకున్నప్పుడు ఒక అదృశ్య శక్తి ఆహారం తీసుకుంటూ మనసును కంట్రోల్ చేయాలి అని చెప్తుంది.
- మనకు భగవంతుడు ఇచ్చినది ఎవరు చేయలేనంత బాగా చేయాలి. మనకు చేత వచ్చింది ఆయన సేవగా చేయాలి కానీ దానికి విరుద్ధంగా ఇంకొకటి చేయాలనుకోవడం తప్పు.

- మనసును కంట్రోల్ చేస్తే అదే భగవంతునికి (అన్ని జీవరాశులకు) నిజమైన సేవ. కొలను - అలలు - కేంద్రం.

**21 మే 2005**

దర్గా స్వామి కల గురించి చెప్తే సార్ ఇలా చెప్పారు

- నోటికి తాళం వేస్తే అన్నీ బాగుంటాయి.
- ఆహారం పంచభూతాల వల్ల వస్తోంది. మనకు లభించింది కదా అని ఎంతబడితే అంత తినకూడదు. మన శరీరాన్ని అవసరమైనంత మాత్రమే తినాలి.
- మందాకలితో తింటే బంధమవుతుంది. ఎంతో మంది కృషి వల్ల ఆహారం లభిస్తోంది కదా!అందువల్ల పంచభూతాలకు బాకీ పెడతాము.
- ధర్మం అంటే బిచ్చగాడికి రూపాయి ఇవ్వటం కాదు. మనకు తగినంత ఆహారాన్ని తినడమే ధర్మం! “నన్ను ధర్మ మార్గంలో నడిపించు స్వామీ” అని ప్రార్థన చేసుకుంటుండాలి.

- బొప్పాయి కాయ బాగా వేడి చేస్తుంది. గర్భిణీ స్త్రీలు తింటే గర్భం పోతుంది. ప్రస్తుతానికి తినవద్దు అవసరమైతే ఆపిల్ గజనిమ్మ పండ్లు తినమన్నారు.

- పనిచేస్తున్నప్పుడే పని గురించి ఆలోచించాలి. బయటకు వచ్చిన తర్వాత వర్క్ లో ఇలా చేయాలి అలా చేయాలి అని ప్లాన్స్ వేయకూడదు.
- స్త్రీలందరినీ మాతృమూర్తులుగా చూడాలి.
- మజ్జిగ త్రాగితే నిద్ర రాదని చెప్పారు.

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

గొలగమూడి

10-1-2003

Dear Sampath!

నీ లెటరు చేరింది. కానీ హృదయంలో పూజ్య భావమున్నా నన్ను భగవాన్ అని సంబోధించి వ్రాయడం చూచి నీవు నన్ను ఎక్కిరిస్తున్నావని తలంచు చున్నాను. అలా వ్రాయకూడదు. శ్రీ దర్గాస్వామి లాంటి మహనీయులతో నన్ను పోల్చడం Mild Mocking అంటారు. నీ స్వప్నాలు చాలా బాగున్నాయి. కానీ స్వామి వారు నిన్ను చదివేటట్లు చేస్తారనేది సత్యమే, కానీ అలాగని మనం నిష్క్రియులం కాకూడదు. మనం మన ప్రయత్నంగా 100 కి నూరుపాళ్ళు కృషి చేసిన వారికే భగవంతుడు సహాయం చేస్తారు. మాకు 2nd year Degree లో general education అని ఉండేది. ఆది

మానవుని నుండి ఇప్పటి వరకు History & Scientific advancements వరకు 500 pages Books రెండు చదవాలి. అందరూ దాన్ని చూచి భయపడి పోతే నేను క్షుణ్ణంగా చదివాను. తెలుగు ఎప్పుడు1st వచ్చే నేను పరీక్ష రోజు seats మర్చినందున ఒక గం || లేటు అయింది పరీక్ష మొదలు పేట్టే సరికి.  35 మార్కులు రావలసి ఉంటే 33 వచ్చాయి. Fail అన్నమాట. కానీ general education లో 85 మార్కులు గనుక తెలుగులో పాస్ చేసారు. మన కృషి అవసరం.

పే. సు.

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

ఓం

గొలగమూడి

Dear Nayak !


మొదట ఉద్యోగ ప్రయత్నం చెయ్యి. పరీక్ష ఉంటే చదువు. మొదట తీవ్రంగా చదువు. గుడి విషయాలు పెట్టుకొని ఉద్యోగ ప్రయత్నాలు అశ్రద్ధ చేయవద్దు. “సాయి సేవ ఎంత చేసినా ఏమైంది? అనే భావం రాకూడదు.” ప్రయత్నం తీవ్రంగా ఉంటే కొంత ఖర్మ క్షాళనమే జరిగేది. మందిరంలో 108 కి తగ్గకుండా ప్రదక్షిణలు చేస్తుండు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నమస్కారములతో

పే. సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## సార్ సత్సంగం

13March 2008 (First Step)


ఎన్ని శాస్త్రాలు చదివినా ఇంకెన్నో స్తోత్రాలు చేసిన మనం చేయాల్సిన పని ఒకటే! అది అందరిలో ఆయన్ని చూడు అందరిలో ఆయన్ని చూడు అది మొదటి మెట్టు. అన్ని జీవులలో ఆయన సర్వాంతర్యామి అని గుర్తించు. సాయి లీలామృతం చదవంగా చదవంగా చదవంగా ఎన్ని మార్లు చదివినా ఆయన చెప్పేది అదే! ఆయన సర్వాంతర్యామి అన్ని చోట్ల ఉన్నాడు - పీట చెక్క కొయ్యలు రాళ్లు రప్పలు మట్టి గాలి. ఇందుగలడు అందు లేడు అను సందేహమ వలదు. అంతటా ఉన్నాడని గుర్తిస్తుండాలి నువ్వు. ఆ గుర్తింపు మనకు కలిగితే మనం మొదటి మెట్టులోకి వచ్చినట్టే! ఉదయం లేస్తే సాయంకాలం వరకు ఎన్ని మాట్లో మనకు అవసరమైనవి కాబట్టి ఈ నీళ్లు చేదుకుంటాం! నీళ్లతో నోళ్లు కడుగుతాం, మొహం కడుగుతాం, చేతులు కడుగుతాం, కాళ్ళు కడుగుతాం, స్నానం చేస్తాం, అన్నం వండుకుంటాం కానీ ఈ నీళ్లు భగవంతుడు అనేటటు భావన మనకు ఒక్క తూరి కూడా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

రాదు! ఏదో పారబోసేస్తుంటాం అంతే! నరసోబావాడి పోతే దేవుడికి హారతి ఇచ్చినమైన ఆ ఎదురుగుండా ఉంది నది! ఆ నదికి హారతిస్తారు. దేవునికి నివేదన ఇచ్చిన తర్వాత ఆ నదికి సమర్పిస్తారు ఆహారాన్ని! కాబట్టి వారికి తెలిసినా తెలియకపోయినా ఈ ప్రిన్సిపుల్స్ అన్ని అది ఆచారంగా ఆదిగా అనాదిగా చేస్తూనే ఉన్నారు. ఇంతకు ముందు ఉన్న మహనీయులు అందరూ అలా చేయించారు వాసుదేవానంద సరస్వతి కొన్నాళ్లు అక్కడ ఉన్నారు, ఆయన అలా చేయించారు. కనుక మనము అనుక్షణం ఆయన్ని గుర్తిస్తూ ఉంటే తక్కినవన్నీ అవే వస్తాయంట ఎట్లా వస్తాయి? రాగద్వేషాలు నశిస్తాయి. ఈ ఎదుటి వ్యక్తి మనల్ని ప్రకోపింప చేస్తున్నాడు. తిడుతున్నాడు లేదా ఏదైనా అపకారం చేయటానికి ప్లాన్లు వేస్తున్నాడు లేదా చేస్తున్నాడు. అప్పుడు మనము ఏమని భావించాలా? ఈ వ్యక్తి మాత్రమే భగవంతుడు ఆయన చేసేవన్నీ ఋణానుబంధాన్ని అనుసరించి చేస్తున్నాడు.పూర్వజన్మ ఋణానుబంధం ఉంది ఋణానుబంధాన్ని గుర్తించు ఏ ప్రాణి తరిమి వేయకు! తరిమి వెయ్యకు అంటే దేయ్ అని వెళ్లగొట్టడం కాదు వాడు మనకు శత్రువు అని భావించడం కూడా ! ఋణానుబంధాన్ని గుర్తిస్తే వాడు మన శత్రువు అని భావించలేం! వాడు ఏం చేశాడు? పాపం వాడి పట్ల మనం పూర్వజన్మలలో ప్రవర్తించినటు వంటి ప్రవర్తనే ఇప్పుడు వాడిలాగా మనకి కనబడుతున్నాయి. అది మరిచిపోతాము. వాడిట్లా చేశాడు వీడిట్లా

అట్లా చేశాడు వారిట్ల చేశారు వీరి ఇట్లా చేశారు. అందుకే పునరపి జననం పునరపి మరణం పునరపి జననం పునరపి మరణం !

## మహాత్ముల వాక్యాలు




**------- సద్గురు దేవా శరణం శరణం --------**



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు